


ఆంధ్రప్రభ

ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని సమస్యపై వోటింగ్ ప్రార

1956 ఏప్రిల్‌నుంచి విశాఖలో ఏర్పడాలనే సవరణకు అనుకూలంగా 61,

రాజధాని మార్పుకు 1955 ఏప్రిల్‌నుండి కృషి

వ్యతిరేకంగా 58 వోట్లు

రాజధాని సమస్యపై అనధికార తీర్మానాలు

ఆంధ్రపత్రిక

956 ఏప్రిల్‌నాటికి విశాఖపట్నంలో శాశ్వతరాజధాని

అనుకూలంగా 61, ప్రతికూలంగా 58 వోట్లు: 20 మందిసభ్యులతటస్థ్యం

దాదాపు 50 మంది మృతి?

శ్రీ బి.ఎన్.రావు

# విశాఖ రాజధాని 1956 నాటి ముచ్చట!

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

మే : 22 బుధవారం సంపుటి : 28 సంచిక : 125

# నిర్లక్ష్యపు నీడలో సగిలేరు సప్లై

# ...ఇరిగేషన్ పంట కాలువలు..!

## - చోద్యం చూస్తున్న అధికారులు

అగ్ని న్యూస్,గిద్దలూరు

అధికారుల నిర్లక్ష్యంతో గిద్దలూరు లో గల సగిలేరు ఇరిగేషన్ పంట కాలువ పూర్తిగా చెత్తాచెదారం పూడికలతో, ముళ్ళ కంపలతో నిండిపోయింది. అధికారులు ఎప్పుడు స్పందిస్తారో ఈ పూడిక తొలగించి ఇక్కడ వర్షపు నీరు ఎప్పుడు ప్రవహిస్తుందో అని రైతులు వేచి చూస్తున్నారు.సప్లై ఛానల్ కాలువ వెంట భూకబ్జాదారులు ఆక్రమణలు చేసి భవనాలు కూడా నిర్మిస్తున్నా, వ్యాపార సముదాయాల కోసం అదే సప్లై ఛానల్ వెంట గోడలు కట్టిస్తూ సప్లై ఛానల్ కాలువలను ఆక్రమించుకుంటున్నా కూడా ఇరిగేషన్ అధికారులు, మామూళ్ల మత్తులో మునిగి కాలువ గురించి పట్టించుకోక పోవడం శోచనీయం. నియోజకవర్గంలో ఉన్న చెరువులలో నుంచి మట్టిని ఇటుక బట్టీలకు సప్లై చేస్తున్నా కూడా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, అధికారుల అలసత్వం అంతా ఇంతా కాదు అని ప్రజలు వాపోతున్నారు.ఈ చెత్తాచెదారం వలన విపరీతమైన దుర్గంధం,దోమల ఉత్పత్తి పెరిగి ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజా సంఘాలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరి అధికారులు స్పందిస్తారా లేదా అనేది ముందు ముందు గాని తేలాల్సిన విషయం.







# పట్టపగలే చోరీ




- గ్యాస్ బండ ఎత్తుకెళ్ళిన దొంగ

2లో

## అల్లర్లకు పాల్పడితే

# రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం




- డిఎస్పీ బాల సుందరరావు హెచ్చరిక

2లో

# విశాఖ రాజధాని 1956 నాటి ముచ్చట!

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, విజయవాడ: విశాఖను శాశ్వత రాజధానిగా అప్పటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి 1953 లోనే శాసనసభలో ప్రతిపాదించిన విషయం చాలా మందికి తెలియదు.రాజధాని గా విశాఖ ను చేయాలనే తీర్మానం సవరణకు అనుకూలంగా 61 ఓట్లు, ప్రతికూలంగా 58 ఓట్లు రాగా 20 మంది తటస్థంగా ఉండిపోయారు. ఈ నెగ్గిన తీర్మానం ప్రకారం 1956 ఏప్రిల్ 1 నుంచి విశాఖపట్టణం రాజధానిగా పరిపాలన ప్రారంభం కావాలని, అప్పటి వరకు కర్నూల్ రాజధానిగా కొనసాగుతుందని తీర్మానించారు. చరిత్రలో మెరుగుపడిన ఈ వాస్తవం నేటి తరంలో ఎంతమందికి తెలుసు. ఈ తీర్మానం రొక్కం లక్ష్మీనరసింహంప్రవేశపెట్టిన సవరణకు అనుకూలంగా జరిగిన తీర్మానాన్ని అప్పటి స్పీకర్ పల్లంపాటి వెంకట్రామయ్య అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన మొదటి శాసన సభా సమావేశం కూడా విశాఖలోనే ఆంధ్ర యూనివర్సిటీ టీ ఎల్ ఎన్ సభా హాలు నందే జరగిందనే విషయం ఎందరికి తెలుసు?. ఇప్పుడు జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే విశాఖ రాజధానిగా చేసుకుని పాలన సాగుతుందని స్పష్టం చేశారు. సో అప్పటి నాయకులఆలోచనలు ఇప్పుడు జగన్ అమలు చేయాలని ప్రయత్నించారు.

# అల్లర్లకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం: కౌంటింగ్ అనంతరం ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, దాడులకు పాల్పడే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని మార్కాపురం డిఎస్పీ బాల సుందరరావుహెచ్చరించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం సబ్ డివిజన్ లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎలాంటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.దాడులకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజూ గ్రామాల్లో పోలీసుల నిఘా, పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. సోషల్ మీడియాలో ఎన్నికలకు సంబంధించి అభ్యంతరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిఐ ఆవుల వెంకటేశ్వర్లు,పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీ

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో మంగళవారం పట్టపగలే చోరీ జరిగింది.ఇంటి ఓనర్లు మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నిద్రిస్తున్నారు. ఈ సమయంలో వరండా లో ఉన్న ఖాళీ గ్యాస్ సిలిండర్ ను దొంగ ఎంచక్కా భుజాన వేసుకుని నడచి వెళ్ళడం సీసీ కెమెరా లో బుక్ అయ్యింది.పోలీసులకు ఈ చోరీ విషయం ఫిర్యాదు అందలేదని సమాచారం.కాగా చోరీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

... Enter to Learn ... ... Leave to Serve ...
AKVK JUNIOR, DEGREE & P.G. COLLEGE
PRIVATE UNAIDED COLLEGE
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ADMISSIONS OPEN
ANU
For More Details: Near RTC Bus Stand, Anjaiah Road, Ongole
CELL : 833104 1187, 833104 1188, 833104 1189

# ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నాం

## - ఏపీ స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం ప్రకటన




అగ్ని న్యూస్,అమరావతి: రాష్ట్రంలో మే 22 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వానికి తెలిపినట్లు స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు సోమవారమే ఓ లేఖ రాసింది.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో లక్ష్మీ షాకు రాసిన ఈ లేఖలో పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడాన్ని ప్రస్తావించింది. మే 22 నుంచి ఏపీలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తామని స్పష్టం చేసింది. గతేడాది ఆగస్టు నుంచి ఉన్న రూ.1,500 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేసింది.సుదీర్ఘ కాలంగా బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని స్పెషాల్టీ ఆస్పత్రుల సంఘం తెలిపింది.పలుమార్లు లేఖలు రాసినా ఇప్పటివరకు కేవలం రూ.50 కోట్లు మాత్రమే చెల్లింపులు చేశారని లేఖలో పేర్కొంది..

# కొనసాగుతున్న కార్డినల్ సెర్చ్






అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ పరిధిలోని ఏకలవ్య నగర్ నందు మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ ,రూరల్ ఎస్సై లు అబ్దుల్ రెహమాన్, వెంకటేశ్వర్లు నాయక్, సిబ్బంది తో కలిసి కార్డినల్ సెర్చ్ నిర్వహించారు.సరైన పత్రాలు లేని 17 మోటార్ సైకిల్ లను సీజ్ చేసి ఎం వి ఐ కి అప్పగించినట్లు సిఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జల్లెడ పడుతున్న పోలీసులు

## - భారీగా బైండోవర్ కేసులు




అగ్ని న్యూస్,విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది.కౌంటింగ్ కు సమయం దగ్గర పడుతుండటంతో అల్లర్లు జరుగుతాయనే సమాచారంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు..ఇక, పల్నాడు జిల్లాలో పోలీసులను కౌంటింగ్ ప్రక్రియ టెన్షన్ పెడుతుంది. పోలింగ్ పూర్తైన తర్వాత రిలాక్స్ అవుదాం అనుకున్న పోలీసులకు నాయకులు షాక్ ఇచ్చారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఘర్షణలు జరగటంతో మరింత అప్రమత్తం అయ్యారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు సెలవులు ఇచ్చేది లేదని పోలీస్ శాఖ తేల్చి చెప్పేసింది. మరోవైపు స్ట్రాంగ్ రూములపై డ్రోన్ ల ఎగరవేత కూడా నిషేధించారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ లు చేస్తున్నారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలీసులు జల్లెడపడుతున్నారు. పోల్ డే హింస నేపథ్యంలో హై అలెర్ట్ ప్రకటించారు. హింసాత్మక ఘటనలు, ఎన్నికల కమిషన్ (ఈసీ) వేటుతో పోలీసుల్లో వణుకు మొదలైంది. మూల మూలలా కార్డాన్ చర్చ్ కొనసాగిస్తున్నారు. అల్లర్ల నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నారు. భారీ ఎత్తున బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. కౌంటిగ్ రోజున హిస్టరీ షీట్స్ ఉన్న వారందర్నీ పోలీస్ స్టేషన్లకు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. తీవ్రమైన ఎన్నికల నేరాలకు పాల్పడే వారిని దూరంగా ఉండే స్టేషన్లకు తరలించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇక, విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచా కాల్చడంపై ఏపీ పోలీసులు నిషేధం విధించారు.

# అల్లర్ల నిందితుల కోసం పోలీసుల వేట




అగ్ని న్యూస్,గిద్దలూరు: పోలింగ్ సందర్భంగా అల్లర్లకు పాల్పడే నిందితుల కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మంగళవారం గిద్దలూరులోని జగనన్న కాలనీ, పూసల బజార్ నల్లబండ బజార్ లలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సిఐ సోమయ్య స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఏపీలో అధికారులు భూ రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేస్తున్నారా !

## - హైకోర్టు సీరియస్

అగ్ని న్యూస్, విజయవాడ: అధికారులు ఏ కార్యక్రమం తలపెట్టినా.. దాని గురించి ముందుగా ప్రజలకు అవగాహన కల్పించాలి. అంతే తప్ప తమ ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే విషయం కోర్టులకు చేరడం ఖాయం.ఆంధ్రప్రదేశ్‌లో అదే జరిగింది. భూముల రీ సర్వే పేరుతో రెవెన్యూ రికార్డులను ఇష్టం వచ్చినట్లు మార్చేస్తే కుదరదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు.. "ఏ ఆధారాలతో భూ రికార్డులు మారుస్తున్నారు? యజమానులకు నోటీసులు ఇవ్వకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు?" అని అధికారులను నిలదీసింది. భూముల యజమానులకు తెలీకుండా, వారికి నోటీసులు పంపకుండా.. వారి వివరణ తీసుకోకుండా రికార్డులలో పేర్లు ఎందుకు మార్చుతున్నారని హైకోర్టు ఫైర్ అయ్యింది.తమ భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారనీ, ఇందుకు సంబంధించి కలిగిరి మండల తహశీల్దారు ఇచ్చిన ఉత్తర్వుల్ని వెంటనే ఆపాలని నెల్లూరు జిల్లా పరికోట గ్రామానికి చెందిన కొందరు హైకోర్టులో పిటిషన్లు వేశారు. గ్రామంలోని 227(1), 227 (2) భూములు తమవి కాగా.. సమగ్ర భూముల రీ సర్వే పేరుతో వాటిని ప్రభుత్వ భూములుగా మార్చారని కోట మహేశ్వరరెడ్డి, మరో వ్యక్తి హైకోర్టుకు వెళ్లారు. 1961 నుంచి 6 ఎకరాలకు పైగా భూమి తమదిగా ఉందనీ, రెవెన్యూ రికార్డుల్లో కూడా ఈ వివరాలు ఉన్నాయని వారు తెలిపారు. సమగ్ర భూ రీ సర్వే తర్వాత అడంగళ్ రిపోర్టులో తమ భూముల్ని, ప్రభుత్వ భూమిగా మార్చేశారనీ, దీనిపై తమకు ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని వారు హైకోర్టుకు తెలిపారు.ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. ఆర్‌ఓఆర్ 1బీ (రికార్డు ఆఫ్ రైట్స్)లో ఆ భూములు పిటిషనర్లకి చెందినవిగా ఉండగా.. అడంగళ్ రిపోర్టులో ప్రభుత్వ ఆస్తిగా ఎందుకు చూపారని జడ్జి ప్రశ్నించారు. ఏ ఆధారంతో మార్చారో చెప్పాలని ప్రభుత్వ ఎజీపీని ఆదేశించారు. దీన్ని పరిశీలించి, వివరాలు ఇచ్చేందుకు గడువు ఇవ్వాలని ఎజీపీ కోరారు. అధికారులు తప్పు చేసినట్లు కనిపిస్తోందనీ, అందువల్ల తహశీల్దారు జారీచేసిన ఉత్తర్వుల్ని నిలిపేస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా కలిగిరి మండల తహశీల్దారు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు నిలిపివేసింది. పిటిషనర్ల భూముల్లో జోక్యం చేసుకోవద్దని తేల్చిచెప్పింది.

### ఇలాంటిదే మరో కేసు:

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, రామన్న పాలెం గ్రామానికి చెందిన సత్యనాగేంద్రప్రసాద్ తనకు ఉన్న 72 సెంట్ల స్థలాన్ని ఆర్‌ఓఆర్‌లో మరో వ్యక్తి పేరుపై మార్చటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు నోటీసు ఇవ్వకుండా, తాను చెప్పుకునే ఛాన్సే ఇవ్వకుండా అధికారులు ఇష్టం వచ్చినట్లు పేరు మార్చేశారనీ, ఏపీ పట్టాదారు పాస్ పుస్తకం చట్ట నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై కూడా హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. పై కేసు తరహాలోనే ఈ కేసులో కూడా అధికారులపై ఫైర్ అయ్యారు. పూర్తి వివరాల్ని తమ ముందు ఉంచాలని ఏజీపీని ఆదేశించారు.

# కొనకనమెట్ల మండలంలో కార్డన్ సర్చ్

## - తెల్లవారుజామున నుంచి సాగుతున్న సోదాలు



అగ్ని న్యూస్,కొనకనమెట్ల:పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశానుసారం తెల్లవారుజాము నుంచి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు వాగుమడుగు తదితర గ్రామాలలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు.అనుమానాస్పద ,కొత్త వ్యక్తుల సమాచారం ఇవ్వాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# కౌంటింగ్ సమయంలో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

**- సిఐ సోమయ్య**



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఎన్నికల కౌంటింగ్ సమయంలో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని సీఐ సోమయ్య హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో మారుణాయుధాలు కలిగి ఉండటం చట్ట విరుద్ధమని హెచ్చరించారు.గిద్దలూరు మండలం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే కార్డెనల్ సెర్చ్ లు నిర్వహించామని తెలిపారు.సోషల్ మీడియా, వాట్స్ అప్ గ్రూప్ ల పై నిరంతరం నిఘా ఉంచామని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ గ్రూప్ అడ్మిన్ పై కూడా చర్యలు ఉంటాయని అన్నారు.పెట్రోల్ బంకులలో బాటిళ్లకు పెట్రోల్ పట్టవద్దని సర్కిల్ పరిధిలో పెట్రోల్ బంకులకు ముందస్తు నోటీసులు ఇచ్చామని తెలిపారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా విజయోత్సవాలు చేసుకోవడం నిషేధమని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సీఐ వి సోమయ్య హెచ్చరించారు.




# నిబద్ధత... అప్రమత్తతతో కార్డినల్ సెర్చ్

**- సిఐ రామ కోటయ్య**

అగ్ని న్యూస్,కంభం: కంభం గ్రామంలో కంభం సర్కిల్ సీఐ రామకోటయ్య తన సిబ్బందితో గ్రామాలన్ని జల్లెడ పడుతున్నారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు సమయం దగ్గర పడుతుండటంతో అప్రమత్తంగా నిబద్ధతగా అనుక్షణం కంటికి కునుకు లేకుండా రాత్రనకా పగలనకా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బాంబులు కత్తులు మరణాయుధాలు కర్రలు, గొడ్డలు రాళ్లు ఏమైనా దొరుకుతాయేమోనని విస్తృతంగా ప్రతి ఇంటిని, అలాగే కొన్ని రహస్య ప్రదేశాలన్నిటిని విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గాలిస్తున్నామని తెలిపారు.ఓట్ల లెక్కింపులో ప్రజలు హింసాత్మక సంఘటనలకు పాల్పడితే కఠినంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రజలు సమన్వయం పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఓట్లు లెక్కింపు సమయంలో మూడు మండలాలలో ఏ గ్రామంలోనైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు.ఎన్నికలు జరిగిన 13వ తేదీ నుండి మంగళవారం వరకు మండలంలో ప్రశాంత వాతావరణం ఉండేలా తన సిబ్బందితో కలిసి చర్యలు తీసుకుంటున్నామనిసి ఐ రామకోటయ్య తెలియజేశారు.

# విద్యా ...వసతి దీవెనలపై అవగాహన సదస్సు





అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని డిగ్రీ ఆపై ఉన్న అన్ని కళాశాలలలో చదువుచున్న యస్.సి, యస్.టి, బిసి, ఇ.బి.సి, మైనారిటీ విద్యార్ధిని విద్యార్థులకు 2023-24 సంవత్సరమునకు విద్యా దీవెన, వసతి దీవెన పదకమునకు సంబందించిన 8 అంశములపై సహాయ మార్కాపురం సాంఘిక సంక్షేమాధికారి యన్. అరుణ కుమారి అధ్యక్షతన మంగళవారం వేమన బాలికల డిగ్రీ కళాశాలలో సమావేశము నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశము జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్ లక్ష్మా నాయక్ వారిచే నిర్వహించారు.మార్కాపురం డివిజన్ పరిదిలో ఉన్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ కళాశాల కోర్డినేటర్స్ నకు క్రింద తెలిపిన విద్యా దీవెన, వసతి దీవెన పథకమునకు సంబంధించిన 8 అంశములపై లబ్ధి చేకూరే విదముగా దిశ నిర్దేశం చేసారు.విద్యా దీవెన, వసతి దీవెనకు సంబందించి జాయింట్ ఖాతాలను ఇప్పటివరకు అప్డేట్ కాని విద్యార్థిని,విద్యార్థుల ఖాతాలను అప్డేట్ చేయాలని ఆదేశించారు. 2019-20 విద్యా సంవత్సరమునకు సంబంధించి విడుదలైన విద్యా దీవెన నగదును సంబంధిత కళాశాలలకు జమచేయని వారి తల్లులకు ఖాతాలకు సంబంధించి నవశకం లాగిన్ నుండి డౌన్లోడ్ చేసిన నోటిస్ ను వారికి అందజేసి లాగిన్ నందు అప్డేట్ చేసి, గడిచిన త్రైమాసికం వరకు విడుదలైన నిధులను కళాశాలలకు చెల్లిందని తల్లులకు ఫీజు కళాశాలలకు చెల్లించు విదముగా విద్యార్థుల తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించి నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయాలనిఆదేశించారు.2023-24 విద్యా సంవత్సరమునకు సంబంధించి 5 స్టెప్స్ వెరిఫికేషన్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కారణాలను నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయడంతో పాటు 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించి (నాల్గవ త్రైమాసికం) కళాశాలలకు ఫీజు చెల్లించని తల్లుల వివరములను సెక్రటేరియట్ నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయాలని తెలిపారు.2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించి (నాల్గవ త్రైమాసికం) కళాశాలలకు ఫీజు చెల్లించని తల్లులకు నోటీసులు అందచేయని వారి వివరములను సెక్రటేరియట్ నవశకం లాగిన్ నందు అప్డేట్ చేసి,2022-23 విద్యా సంవత్సరమునకు సంబందించి (నాల్గవ త్రైమాసికం) కళాశాలలకు ఫీజు చెల్లించని తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి వివరములను సెక్రటేరియట్ నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయాలని, అలాగే యన్.పి.సి.ఐ పెండింగ్ ఉన్న యస్.సి విద్యార్థుల ఆధార్ నెంబర్ ను బ్యాంకు ఖాతాకు అనుసందానం చేయించాలని పై అంశములకు సంబంధించి త్వరితగతిన నిర్ణీత సమయం నందు అప్డేట్ చేయని అధికారుల పై శాఖపరమైన చర్యలను తీసుకోవటం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశములో గిద్దలూరు సహాయ సాంఘిక సంక్షేమాధికారి యన్. అమ్మాజ్, బెస్తవారిపేట సహాయ సాంఘిక సంక్షేమాధికారి ఈ.రాజేశ్వరి లు పాల్గొన్నారు.



# ప్రకాశం పంతులు ను ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రతి ఒక్కరు ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు కలెక్టరేట్ ప్రాంగణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# క్రీడల తోనే శారీరక మానసిక దృఢత్వం సాధ్యం

అగ్ని న్యూస్,మార్కాపురం: క్రీడా శిక్షణలతోనే శారీరక మానసిక దృఢత్వం సాధ్యమని పలువురు కోచ్ లు తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, కర్ర సాము శిక్షణ భీమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఫుట్బాల్ ను తొండమల్లి వైద్య సంజీవ్, నృత్య శిక్షణ ను ప్రముఖ నర్తకిమణి కాలంగి లక్ష్మీ ప్రియాంక, నట శిక్షణ సంస్థ అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజులలో ఉన్న సమయాన్ని చదువు సెల్ ఫోన్ కోసం వెచ్చిస్తున్నారని క్రీడా శిక్షణలతో శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. ఫుట్బాల్ కోచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఆటల రారాజు ఫుట్ బాల్ అని ఆటగాడు ఇలాంటి ఒత్తిడిని అయినా ఎదుర్కొనగలిగే సత్తాను కలిగి ఉంటాడని అన్నారు. బాక్సింగ్ కోచ్ వేణు మాట్లాడుతూ జాతీయ క్రీడాకారులకు విద్యా ఉద్యోగ అవకాశాలు ఖర్చు లేకుండా సీటు సాధించేందుకు ఏకైక మార్గం ఆటల ద్వారా సాధ్యమవుతుందన్నారు. కర్ర సాము శిక్షకులు తాళ్లూరి రాంబాబు మాట్లాడుతూ ప్రాచీన యుద్ధకళ అంతులేని ఆత్మవిశ్వాసం కోసం ఆడపిల్లలకు స్వీయ సంరక్షణ కొరకు ప్రతి యువతి నేర్చుకోవాలన్నారు. శాస్త్రీయ నర్తకి కాలంగి లక్ష్మీ ప్రియాంక మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన మన దేశం వారసత్వ సంపదను భావితరాలకు ఒక ఆస్తిలాగా అందించేందుకు అనాది నుండి నేటి వరకు ఎంతో మంది ఈ కళను అభివృద్ధి చేశారని పొరుగు దేశాలు భరతనాట్యం కళ సంగీత సంపదను అపురూప ఆస్తిగా ఆదరిస్తూ అనుసరించడం మనకెంతో గర్వకారణం అని అన్నారు. మరో అతిథి ఎస్ డి ఇస్మాయిల్ వినుకొండ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణ విలువలతో కూడిన సంస్కారవంతమైన పౌరులుగా అభివృద్ధిలోకి రావాలంటే ఇటువంటి శిక్షణ ఎంతో అవసరం అన్నారు. సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ నేటి నుండి వచ్చే నెల 10 వరకు ఉదయం 6:30 గంటల నుండి 8 వరకు సాయంత్రం ఐదున్నర గంటల నుండి ఏడు వరకు ఉంటుందని అనంతరం సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. పట్టణ ప్రముఖ వ్యక్తులు అల్పాహార వితరణను చిన్నారులకు ప్రతిరోజు ఏర్పాటు చేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఒకప్పటి చిన్నారులే మంగళవారం ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావడం కొసమెరుపు అని సంస్థ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)